



సత్వరమే భూ సేకరణ పనులు

పూర్తి చేయండి : కలెక్టర్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో జాతీయ రహదారులకు భూ సేకరణ పనులు పెండింగ్‌లో లేకుండా సత్వరమే పూర్తి చేయాలని కలెక్టర్ టిఎస్.చేతన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లో ఎన్‌హెచ్ 342, ఎన్‌హెచ్ 716జి జాతీయ రహదారులకు సంబంధించిన భూ సేకరణ పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సేకరణలు ప్రతిపాదనపై వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన చేసి నిబంధనల మేరకు నివేదికను ఆర్డీవోలు, కలెక్టరేట్‌కు పంపించాలన్నారు. ఎన్‌హెచ్ 342 ప్యాకేజీ బుక్కపట్నం మండలం బుచ్చయ్య గారి పల్లి, ముదిగుబ్బ మండలం దొరిగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీ సమస్యను పరిష్కరించాలన్నారు. ప్యాకేజీ-2లో పుట్టపర్తి మండలం అమకొండపాల్యం గ్రామంలో పరిహారం చెల్లింపుపై సమీక్షించారు. సత్వరమే చర్యలు తీసుకుని పెండింగ్ పనులు పరిష్కరించాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే జాతీయ రహదారుల అథారిటీ సంబంధిత తహశీల్దార్లు, ఆర్డీవోలతో సమన్వయం చేసుకుని పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు పెనుకొండ ఆనంద్, పుట్టపర్తి సువర్ణ, కదిరి శర్మ, ధర్మవరం మహేష్, ఎన్‌హెచ్ ఎఐ పీడీ అశోక్ కుమార్, మల్లికార్జున రావు, నాగరాజు, గిడ్డయ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామసుబ్బయ్య పాల్గొన్నారు.

పంట సాగుకు...

అనువృగా వర్షం..!



- ముందుగానే రుతుపవనాల రాక
- ఇప్పటికే పలు ప్రాంతాల్లో వర్షాలు
- వ్యవసాయ పనుల్లో రైతులు నిమగ్నం
- సబ్సిడీ వేరుశనగ కోసం ఎదురుచూపు
- తగ్గిన వేసవి తాపం



ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యవసాయ ఆధారిత ప్రాంతం. సీజన్ ఏదైనా పంట సాగు రైతులకు ప్రధాన వనరు. వర్షం వస్తే అన్నదాతల్లో కళ్లల్లో ఆనందం కన్పిస్తుంది. గత కొన్నేళ్లుగా వర్షం లేక అన్నదాతలు ఆకాశం వైపు చూసేవారు. ఈ ఏడాది మాత్రం ఖరీఫ్‌కు ముందుగానే వర్షం కురుస్తోంది. ముందుగా రుతుపవనాల రాకతో అన్నదాతల్లో ఆనందం కన్పిస్తోంది. ఈ నెల రెండు, మూడవ వారాల్లో వర్షాలు పడ్డాయి. మోస్తరు వర్షాలు పడడంతో పంట సాగు పనుల్లో రైతులు నిమగ్నం అయ్యారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో రైతులు పొలాల దుక్కులు మొదలు పెట్టారు. ముందస్తు రుతుపవనాల రాకతో వర్షాలు బాగా కురిసి పంటలు చేతికొస్తాయన్న ఆశతో అన్నదాతలో పంట సాగు వైపు అడుగులేస్తున్నారు.

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

గతేడాది పంట సాగు రైతులను నిరాశ పరిచింది. అనుకున్న సమయంలో వర్షాలు రాకపోవడంతో ఖరీఫ పంట చేతికందకుండా పోయింది. పెట్టుబడులు కూడా చేతికందలేదు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దాదాపు అన్ని మండలాల్లో కరువు ఛాయలు నెలకొన్నాయి. ఈ పరిస్థితుల్లో ఈ ఏడాది ప్రస్తుత సీజన్‌లో ఆశాజనకంగా వర్షాలు కురుస్తున్నాయి. మే రెండవ వారం నుంచి మోస్తరు వర్షాలు పడడంతో భూమి తడిసి కాస్త పదును అయ్యింది. ఈ పరిస్థితుల్లో రైతులు పొలాల్లో వేసవి దుక్కులు చేసుకుంటున్నారు. ముందస్తు నైరుతి రుతపవనాల రాకతో రానున్న రెండు వారాలు వర్షాలు బాగానే కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలియజేస్తుండడంతో రైతులు ప్రధాన పంట వేరుశగన సాగుపై నిమగ్నం అయ్యారు. వ్యవసాయ అధికారుల అంచనా ప్రకారం ఈ ఏడాది ఖరీఫ్‌లో వేరుశనగ పంట అనంతపురం జిల్లా 4.90 లక్షలు, శ్రీసత్యసాయి జిల్లాలో 4.35 లక్షల ఎకరాల్లో సాగు చేసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

సబ్సిడీ విత్తనాల కోసం ఎదురుచూపు

ఖరీఫ్ సాగునకు సంబంధించి ఉమ్మడి జిల్లాలో ప్రభుత్వం సబ్సిడీపై వేరుశనగ విత్తనాలను పంపిణీ చేస్తుంది. ఇప్పటికే వ్యవసాయ అధికారులు సబ్సిడీపై పంపిణీ చేసే విత్తన వేరుశనగ, ఇతర అంతర్ పంటల విత్తనాల ధరలను ఖరారు చేశారు. అయితే పంపిణీ తేదీ ఇంకా ఖరారు అవలేదు. దీంతో రైతులు ప్రయివేటు వ్యాపారుల వద్ద వేరుశనగ విత్తనాలను కొనుగోలు చేసే ప్రయత్నం చేస్తున్నారు. బయట మార్కెట్లో విత్తన ధరలు ఎక్కువగా ఉండడం రైతులకు కష్టంగా మారుతోంది. సబ్సిడీతో అవసరమైన మేర విత్తనాలు అందజేస్తే ఉపయోగంగా ఉంటుందని రైతులు కోరుతున్నారు.



తగ్గిన వేసవి తాపం

ఈ ఏడాది ఫిబ్రవరి చివరి వారం నుంచే భానుడు తన ప్రతాపాన్ని చూపాడు. మార్చి, ఏప్రిల్‌లో ఎండలు ఠారెత్తించాయి. ఎండ వేడమికి జనాలు ఇంటి నుంచి బయటకు వచ్చేందుకే భయపడ్డారు. ఎండలు ఏప్రిల్ నెల పూర్తిగా, మే మొదటి వారం ఉంటాయని అందరూ భావించారు. అయితే ఏప్రిల్ చివరి వారం, మే నెలలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వర్షాలు పడ్డాయి. గాలీవానతో కూడిన మోస్తరు వర్షాలు కురిశాయి. అకాల వర్షానికి తోడు రుతుపవనాలు ముందుగా రావడంతో వేసవి కాలం కాస్త ముందుగానే ముగిసినట్లు అయ్యింది. ప్రస్తుతం రుతుపవనాల రాకతో ఎండపోటు తగ్గింది. గత రెండు రోజులుగా మేఘాలు వర్షామృతం అయ్యి ఉండడంతో జనం ఎండవేడిమి నుంచి ఉపశమనం పొందారు.



పనులు అడ్డుకుని నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

రోడ్డు విస్తరణ పనులను అడ్డుకున్న రైతులు

ప్రజాశక్తి - ముదిగుబ్బ

పుట్టపర్తి ఎన్ హెచ్ 342 జాతీయ రహదారి నిర్మాణ పనులను భూములు కోల్పోయిన రైతులు మంగళవారం అడుకున్నారు. రెండో రోజు కూడా రైతులు తమ నిరసనను వ్యక్తం చేశారు. భూములు కోల్పోయిన రైతులకు సబ్ రిజిస్టర్ వాల్యుయేషన్ ప్రకారం పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఓరైతు పనులు చేస్తున్న ఇటాచీ మీదకెక్కి నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో సోమల ప్రకాష్ నాయుడు, సనత్ కుమార్, విశ్వనాథ్ ,ప్రభాకర్, నాయుడు ,హనుమంతు, రాజేందర్ నాయుడు, జయచంద్ర, రాగినాయుడు, ప్రసాద్, నారాయణస్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలను తొలగిస్తాం

ప్రజాశక్తి - కొత్తచెరువు

కొత్త చెరువులోనినాలుగు రోడ్ల కూడలిలో ఉన్న అక్రమ నిర్మాణాలకు మార్కింగ్ వేశామనిత్వరలోనే వీటిని తొలగిస్తామని.తహశీల్దార్ నీలకంఠారెడ్డి తెలిపారు. పుట్టపర్తి, ధర్మవరం, పెనుగొండ, బుక్కపట్నం రోడ్డులో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందన్నారు. దీంతో కలెక్టర్ టిఎస్ చేతన్ ఆదేశాల మేరకు తొలగింపునకు ప్రక్రియ ప్రారంభించామని ఈ నివేదికను ఆర్ఎంబి అధికారులకు అందజేశామని వివరించారు. అక్రమ నిర్మాణదారుల జాబితాను సిద్ధం చేసి నోటీసులు జారీచేసి పోలీసు బందోబస్తుతో ఆక్రమణలు త్వరలో తొలగిస్తామని తహశీల్దార్ చెప్పారు.

సాంకేతిక రంగంతో దేశపురోభివృద్ధి

జెఎన్‌టియు ఉపకులపతి హెచ్.సుదర్శనరావు



నెహ్రూ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న వైస్‌ఛాన్సలర్ సుదర్శనరావు

ప్రజాశక్తి-అనంతపురం

దేశాభివృద్ధిలో సాంకేతిక రంగం పాత్ర ఎంతో కీలకం అని జెఎన్‌టియు విసి ఉపకులపతి ఆచార్య హెచ్.సుదర్శనరావు తెలిపారు. మాజీ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి కార్యక్రమాన్ని జెఎన్‌టియు పరిపాలన భవనంలో మంగళవారం నిర్వహించారు. నెహ్రూ చిత్ర పటానికి విసితో పాటు ఓస్డ్ టు వీసీ ఆచార్య ఎన్.దేవన్న, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.కృష్ణయ్య, యూనివర్సిటీ ఉన్నతాధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విసి సుదర్శన రావు మాట్లాడుతూ సాంకేతిక రంగం అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి సాధిస్తుందని తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ గుర్తించారన్నారు. ఆ దిశగా ఆయన సాంకేతిక రంగం అభివృద్ధికి తోడ్పాటు అందించారని చెప్పారు. విద్యార్థులు పరిశోధానాత్మకంగా ఆలోచించినప్పుడు నూతన ఆవిష్కరణలకు అవకాశం ఉంటుందన్నారు. జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నా రెడ్డి అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్య్రం సిద్ధించిన తర్వాత విద్యా, వ్యవసాయం, శాస్త్ర సాంకేతిక రంగాల్లో గణనీయమైన పురోభివద్ధి సాధించడంలో బలమైన పునాదులను నిర్మించడంలో జవహర్ లాల్ నెహ్రూ కృషి మరువలేనిదని చెప్పారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్లు పిఆర్.భానుమూర్తి, ఎస్‌వి.సత్యనారాయణ, వైశాలి ఘోర్పడే, పి.సుజాత, జి.ప్రశాంతి, పద్మ సువర్ణ, ఆర్.కిరణ్మయి, నాగప్రసాద్ నాయుడు, బి.దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మహానాడులో అనంత నేతలు





ముఖ్యమంత్రి చంద్రబాబుతో మంత్రి పయ్యావుల కేశవ్

మహానాడులో పాల్గొన్న ఎమ్మెల్యేలు దగ్గుపాటి, అమిలినేని, బండారు శ్రావణిశ్రీ, ఎంపీ పార్థసారధి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

కడప వేదికగా జరుగుతున్న టిడిపి మహానాడులో ఉమ్మడి అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు పాలుపంచుకున్నారు. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన టిడిపి ఎంపీలు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు మహానాడులో పాల్గొని సందడి చేశారు. మహానాడులో సభ్యత్వ కార్డులను నమోదు చేసుకున్నారు. పార్టీ అధిష్టానం సూచించిన బాధ్యతలను నాయకులు నిర్వర్తించారు. బుధ, గురువారాల్లో జరిగే మహానాడు కార్యక్రమాల్లో నాయకులు పాల్గొననున్నారు.

నీటి కేటాయింపులో రాయలసీమకు అన్యాయం

జలసాధన సమితి నాయకులు



గోడ పత్రికలను విడుదల చేస్తున్న జల సాధన సమితి నాయకులు

ప్రజాశక్తి-హిందూపురం

సిద్దేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన తొమ్మిదవ వార్షికోత్సవం పురస్కరించుకొని నంద్యాల జిల్లా కృష్ణానది సంగమేశ్వరం వద్ద ఈ నెల 31వ తేదీన జరుగు బహిరంగ సభను విజయవంతం చేయాలని జలసాధన సమితి నేతలు కోరారు. మంగళవారం ఇందిరాపార్కులో బహిరంగ సభ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా జలసాధన సమితి ఉమ్మడి ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి, ఓపిడిఆర్ శ్రీనివాసులు తదితరులు మాట్లాడుతూ కృష్ణానదిపై సిద్దేశ్వరం వద్ద అలుగు నిర్మాణంతోనే హంద్రీనీవా, తెలుగు గంగ, గాలేరు నగరి ప్రాజెక్టులకు నీటిని తీసుకోవడం సాధ్యమవుతుందని తెలిపారు. సిద్దేశ్వరం అలుగు నిర్మించాలని రాయలసీమ ప్రజాసంఘాలు తొమ్మిది సంవత్సరాల నుండి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నప్పటికీ, ప్రాజెక్టు నిర్మాణాన్ని విస్మరించి, ఆ ప్రాంతంలో కేవలం తీగల వంతెన మాత్రమే నిర్మించడానికి ప్రభుత్వం పూనుకుందని విమర్శించారు. తీగల వంతెనతో పాటు కృష్ణానది నీటిని నిలువ చేసుకోవడానికి బ్యారేజీ తోపాటు బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేశారు. 88 సంవత్సరాల క్రితం 1937లో జరిగిన శ్రీ భాగ్ వడంబడికలో కోస్తాతో సమానంగా కృష్ణాజలాలను రాయలసీమకు అందిస్తామని చేసుకున్న ఒప్పందం నేటికీ నెరవేర లేదన్నారు. కోస్తా ప్రాంతంలో 60 నుంచి 70 శాతం నదీ జలాలు అందుతున్నాయని, రాయలసీమకు కేవలం 9 శాతం మాత్రమే అందుతున్నాయని చెప్పారు. అందులో ఉమ్మడి అనంతపురం జిల్లాకు మూడు శాతం మాత్రమే నదీ జలాలు అందుతున్నాయని అన్నారు. ఈ పరిస్థితుల్లో హంద్రీనీవా మెయిన్ కాలువను 10000 క్యూసెక్కులు, మడకశిర బ్రాంచ్ కెనాల్ కాలువను 1500 క్యూసెక్కుల నీటి విడుదలకు వెడల్పు చేసి, ఉమ్మడి జిల్లాలో హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా మూడు లక్షల 45 వేల ఎకరాలకు సాగునీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పుల్లప్ప, లోకేష్, మాజీ కౌన్సిలర్ రామ్మూర్తి, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంజనేయులు, అఖిల భారత రైతు సంఘం నాయకులు రంగనాయకులు, జలసాధన సమితి నాయకులు జమీల్, గంగాధర్, నవీన్, రిటైర్డ్ ఎంఇఒ పెన్నయ్య, రామ్మోహన్, చలపతి, రామారావు, ఎంఎ రామాంజనేయులు, ప్రసాద్ రావు పాల్గొన్నారు.

అడ్మిషన్ల పేరుతో ఫీజుల దోపిడీ

ప్రజాశక్తి - కదిరి టౌన్

పట్టణంలోని ప్రయివేటు, కార్పొరేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలకు తూట్లుపొడిచి యదేచ్ఛగా అడ్మిషన్లు జరుపుతున్నాయని ఆ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం కదిరిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బాబ్జాన్ , డి వై ఎఫ్ ఐ నాయకులు విజయ్ కుమార్, అఖిల్ మాట్లాడుతూ కదిరి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అక్రమ అడ్మిషన్లు జరుపుతున్నారన్నారు. ఈ విషయంపై సంబంధిత విద్యాశాఖ అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు.కదిరి పట్టణంలో విచ్చలవిడిగా మాస్ క్యాంపియన్ చేస్తూ, టెక్నో, ఈ టెక్నో, ఒలంపియాడ్, జేఈఈ, మెయిన్స్ పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెడుతూ ముందస్తుగా వారి నుండి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. విద్యాశాఖ నిబంధనలను అతిక్రమించిన పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు.

ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థికి అభినందనలు



విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్

ప్రజాశక్తి-పెనుకొండ

కర్నాటక రాష్ట్రం బెలగావి రాణి చెన్నమ్మ విశ్వవిద్యాలయంలో జాతీయ సమైక్యతా శిబిరం లో ఆంధ్రప్రదేశ్ తరపున పాల్గొన్న పెనుకొండలోని పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ విద్యార్థి సుబ్రమణ్యంను ప్రిన్సిపల్ కేశవరావు, వైస్ ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డా. కె.జయప్ప అభినందించారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ.. ఈనెల 19 నుంచి 25 వరకు కర్నాటకలో జాతీయ సమైక్యతా శిబిరం పాల్గొన్న సుబ్రమణ్యం ప్రతిభ కనబర్చారన్నారు. రాష్ట్ర సాంస్కృతిక, నాగరికత, ఆచార సంప్రదాయాలను ప్రదర్శించి, డ్రామా, కోలాటం వంటకార్యక్రమాలలో పాల్గొని ప్రతిభను కనపర్చాడని చెప్పారు. విద్యార్థి సుబ్రమణ్యం మాట్లాడుతూ జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొనడం ద్వారా వివిధ రాష్ట్రాల ఆచార సాంప్రదాయాలను తెలుసుకోవడంతోపాటు, జాతీయ సమైక్యతను పెంపొందించడంలో యువత పాత్ర చాలా ముఖ్యమని తెలుసుకున్నానన్నారు. భవిష్యత్తులో దేశ సమైక్యతను కాపాడడంలో తనవంతు కృషి చేస్తానన్నారు.

బదిలీల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్



ఉపాధ్యాయుల బదిలీల ఆన్‌లైన్ దరఖాస్తు పక్రియను చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి - కదిరి టౌన్

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సిద్ధాంతాలైన హక్కులు,బాధ్యతలు , సామాజిక స్పృహలో భాగంగా కదిరి డివిజన్ జోన్ ఆధ్వర్యంలో 2025 ఉపాధ్యాయ బదిలీల అప్లికేషన్ ఆన్లైన్ ప్రక్రియను ఉచితంగా నిర్వహించారు. 23 నుండి 27వరకు ఐదు రోజుల పాటు యుటిఎఫ్ జిల్లా కోశాధికారి డి.శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శులు చెన్నూరు తాహెర్ వలి, వై.వి.సుబ్బారెడ్డి జిల్లా నాయకులు మల్లికార్జున, ఆజం భాష, సునీల్ కుమార్, సంతోష్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కదిరి పట్టణంలోని ఎన్‌జిఒ హోంలో ఉచిత ఆన్లైన్ సేవలు ప్రారంభించి దాదాపు 382 మంది ఉపాధ్యాయుల బదిలీల ఆన్లైన్ ప్రక్రియను పూర్తి చేశామని చెప్పారు. జిల్లాలోని పలు మండలాలలో పనిచేసే ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, ఖాజా మోహుద్దీన్, వెంకటసుబ్బయ్య, రమణ నాయక్, భార్గవ, బ్రహ్మేంద్ర, రవి వర్ధన్ రెడ్డి, ఇర్ఫాన్ భాష, ఆనంద్ , హనిఫ్ ఖాన్, లక్ష్మీప్రసాద్ , మనోహర, ఖాజపీర్ , నజీర్, బాలాజీ నాయక్ , టి వి ఎన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కెకె పాలెంలో తాగునీటి ఎద్దడి

ప్రజాశక్తి - గుడిబండ

మండల పరిధిలోని కెకె. పాలెం గ్రామంలో తాగునీటి సమస్య నెలకొంది. గత వారం రోజులుగా తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామంలో ఉన్న రెండు బోర్లుబావులకు అమర్చిన మోటర్లు కెపాసిటీ లేనివి వేయడం వల్ల సమస్య నెలకొందన్నారు. దీంతో గ్రామంలో తీవ్ర తాగునీటి సమస్య నెలకొందనిబీసీ కాలనీవాసులు ఈరన్న, బద్రి, భోజన్న, మారుతి, మంజు, రవి, వినోద్, తదితరులు.వాపోతున్నారు. సమస్య పరిష్కారంలో సర్పంచి తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. వ్యవసాయ బోర్లను ఆశ్రయించి నీటి తెచ్చుకుని తాగుతున్నామని చెబుతున్నారు. అంతేకాకుండా గ్రామంలో పారిశుధ్య సమస్య నెలకొందని ఈ సమస్యను పరిష్కరించడంలో కూడా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో నెలకొన్న తాగునీరు, పారిశుధ్య సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

క్షయ వ్యాధిపై అవగాహన

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొట్లపల్లి గ్రామంలో క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని డిటిసి సూపర్‌వైజర్ అబీద్‌బాషా ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు.క్షయ వ్యాధి పట్ల నిర్లక్ష్యం వహించరాదన్నారు. ఎవరికైనా రెండు వారాలకు మించి దగ్గు తో పాటు గళ్ల పడడం, ఛాతిలో నొప్పి ఉండడం, ఉదయం సాయంత్రము జ్వరం రావడం లాంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. క్షయ వ్యాధి ఉన్న వారికి ఉచిత వైద్య సదుపాయం, పౌష్టికారం అందించుట కోసం రూ. 6వేలను ప్రభుత్వం అందజేస్తుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ వ్యక్తి గత, పరిసరాల పరిశుభ్రత పాటించి ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పిలు భాస్కర, సుస్మిత, ఆరోగ్య కార్యకర్తలు రాధా,ఆశా కార్యకర్తలు రత్నమ్మ, సునంద, మహేశ్వరి, 104 మోహన్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - నల్లచెరువు

మండలంలోని పోలేవాండ్లపల్లిలో నల్లచెరువు పిహెచ్‌సి సిహెచ్‌ఒ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వైద్యసిబ్బంది ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించారు. వైద్య శిబిరంలో పలువురిని పరీక్షించి అవసరమమైన వారికి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది సుధాకర్, ఈశ్వరమ్మ, గాయిత్రి, ఆశా కార్యకర్త సునీత గ్రామస్తులు పాల్గొన్నారు.

సబ్సిడీ వేరుశనగ పంపిణీ చేయాలి

ప్రజాశక్తి - ఓబుళదేవర చెరువు

మండలంలోని ప్రతి రైతుకూ సబ్సిడీ వేరుశనగను పంపిణీ చేయాలని సిపిఐ నాయకులు కోరారు. సకాలంలో వర్షాలు పడుతున్నాయని వీలైన తొందర్లో వేరుశనక్కాయలను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రత్యామ్నాయ పంటల సాగుకు ఉలవలు, కందులు, అనుములు ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతి రైతుకు ఐదు బ్యాగులు వేరుసెన కాయలను ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చలపతి, సుధాకర్, రవికుమార్, రామచంద్ర ,ఎల్లప్ప ,పూల శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి -ధర్మవరం రూరల్

పట్టణంలోని లక్ష్మీ చక్రవర్తి థియేటర్ ఎదురుగా ఉన్నశ్రీ స్వయంభు కాలభైరవస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారి ధనుంజయ్ ఆచారి ఆధ్వర్యంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పెద్దవడుగూరుకు చెందిన రామలింగ ఆచారి దంపతులు పెద్ద ఎత్తున అన్నదానం చేశారు.

నేడు శ్రీవారి హుండీ లెక్కింపు

ప్రజాశక్తి - కదిరి టౌన్

పట్టణంలోని ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కిస్తున్నట్లు ఆలయ ఉపకార నిర్వాహక అధకారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సమక్షంలో హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్నట్లు వివరించారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

ప్రజాశక్తి-సోమందేపల్లి

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఉప ఆరోగ్య అధికారి పిఎస్ మంజువాణి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాలు, లింగ నిష్పత్తి, ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు, పి సి పి ఎన్ డి టి చట్టం ప్రకారం భ్రూణ హత్యలపై తీసుకోవలసిన చర్య గురించి, ఎలక్ట్రానిక్ హెల్త్ కార్డులు తదితర విషయాల గురించి వైద్యాధికారి అయోషను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఫార్మసీ ల్యాబ్, ఓ పి, ప్రస్తుతం జరుగుతున్న సర్వేలను రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రవీంద్ర, రత్నమ్మ, అనిల్, మనోహర్ రెడ్డి ,మధుబాబు పాల్గొన్నారు.

సబ్సిడీ వేరుశనగ పంపిణీ చేయాలి

ప్రజాశక్తి - ముదిగుబ్బ

ఖరీఫ్‌లో వేరుశనగ పంట సాగు చేసే రైతులకు సబ్సిడీ వేరుశనను పంపిణీ చేయాలని సిపిఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనా నేటికీ విత్తన కాయలను పంపిణీ చేయలేదన్నారు. ఇప్పటివరకు కనీసం పదివేల క్వింటాళ్ల కాయలను కూడా ప్రాసెస్ చేయలేదని విమర్శించారు. గతంలో ఈ సమయానికే విత్తన కాయల పంపిణీ ప్రారంభించారని గుర్తు చేశారు.

విద్యుత్ వైర్లతో మంటలు

ప్రజాశక్తి-సోమందేపల్లి

మండల కేంద్రంలోని వినాయక నగర్‌లో విద్యుత్ స్తంభాల మధ్య వేసిన వైర్లు అతుకులు ఉండటంతో వాటి నుంచి మంటలు వస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వైర్ల జాయింట్ల వద్ద గాలికి వానకు మంటలు వస్తున్నాయంటున్నారు. అంతేకాకుండా విద్యుత్ స్తంభాలు శిథిలావస్థకు చేరాయన్నారు. సంబంధిత ఉన్నత అధికారులు స్పందించి అతుకుల వైర్లు తొలగించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

31 నుంచి క్రికెట్ టోర్నీ

ప్రజాశక్తి - నల్లచెరువు

మండల పరిధిలోని తలమర్ల వాండ్ల పంచాయతి ఉప్పార్లపల్లిలో ఈనెల 31 నుండి క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. షేక్ లతీఫ్ సహకారంతో నిర్వహించే ఈ టోర్నీలో నల్లచెరువు, తనకల్లు మండలాలకు సంబంధించిన జట్లు పాల్గొనవచ్చునని చెప్పారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు వెయ్యి రూపాయల ఎంట్రీ ఫీజు చెల్లించి తమ జట్టు పేరు నమోదు చేసుకోవాలని కోరారు. విజేత జట్టుకు రూ. 20.116, ద్వితీయ స్థానంలో నిలిచిన .జట్టుకు రూ. 10.116గా బహుమతిగా ఇవ్వనున్నట్లు చెప్పారు. ఇతర వివరాలకు 9618330824 సెల్ నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

పారిశుధ్య కార్మికుల వినూత్న నిరసన

ప్రజాశక్తి- గాండ్లపెంట

తమకు బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ పారిశుధ్య కార్మికులు నిర్వహిస్తున్న రిలేదీక్షల్లో భాగంగా మంగళవారం వినూత్న నిరసన చేపట్టారు. సిఐటియు, రైతు సంఘం నాయకులు కేకే రాజారెడ్డి ఆధ్వర్యంలో బస్సు స్టాప్ వద్ద దుకానాల వద్ద బిక్షాటన చేశారు. ఈ సందర్భంగా నాయకులు దాదాపు 30 నెలల నుంచి వేతనాలు చెల్లించలేదన్నారు. వేతనాలు లేకపోతే కార్మికుల కుటుంబపోషణ ఎలా జరగుతుందని ప్రశ్నించారు. పారిశుధ్య కార్మికుల సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయినా వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సాంబశివ, బాబ్జాన్, బాలకృష్ణ, అంజి, కదిరప్ప, గంగప్ప తదితరులు పాల్గొన్నారు.



భిక్షాటన చేస్తున్న నాయకులు, కార్మికులు



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

రైతులను ఆదుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి - నల్లమాడ

రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆపార్టీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఎం నాయకులు గోవిందు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. రైతులకు పెట్టుబడిసాయం కింద 20 వేల రూపాయలను వెంటనే జమ చేయాలన్నారు. సబ్సిడీ వేరుశనగను పంపిణీ చేయాలన్నారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్‌కు అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున, గోపాల్ నాయక్, జనార్ధన, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వైటి. రెడ్డిపల్లి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - రొద్దం

గురుకుల పాఠశాలలో 5 వ తరగతి ప్రవేశానికి ప్రవేశానికి గత నెలలో జరిగిన పరీక్షల్లో మండలంలోని వైటి. రెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు సత్తా చాటినట్లు ఉపాధ్యాయులు మారుతి, తేజ తెలిపారు. పాఠశాలకు చెందిన శ్రీలత 100 కి 85 మార్కులు సాధించి టేకులోడు లోని ఎం జె పి ఏ పి గురుకుల పాఠశాల ప్రవేశానికి ఎంపికైందన్నారు. అదేవిధంగా జీవిత 68 మార్కులు ఎంజేపీ గుడిబండ పాఠశాలకు, హిందూపురం అంబేద్కర్ గురుకుల పాఠశాలకు ఎంపికైందన్నారు. అదేవిధంగా నందిష్ నాయక్ తనకల్లు ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలకి ఎంపికయ్యాడని చెప్పారు. ప్రవేశ పరీక్షలో సీట్లు సంపాదించడానికి ప్రత్యేక శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు మారుతి, తేజను విద్యార్థుల తల్లితండ్రులు, గ్రామస్తులు అభినందించారు.



శ్రీలత



జీవిత



నందీష్‌నాయక్

యోగాంధ్రపై అవగాహన ర్యాలీ



పుట్టపర్తిలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న అధికారులు

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

ప్రతి ఒక్కరు యోగాను జీవితంలో ఒక భాగం చేసుకోవాలని బుధవారం పట్టణంలోని విద్యాగిరి రోడ్డుపై చేపట్టిన పర్యాటక యోగ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆర్డీవో సువర్ణ పిలుపునిచ్చారు. యోగా దినోత్సవం సందర్భంగా మంగళవారం పట్టణంలో మున్సిపల్ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ యోగాంధ్ర మాసోత్సవాలలో భాగంగా విద్యాగిరి రోడ్డుపై చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు యోగాపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ ర్యాలీలో ప్రోగ్రాం కన్వీనర్ డిఆర్‌డిఎ పీడీ నరసయ్య, తహశీల్దార్ కళ్యాణ్, మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఉదయ భాస్కర్, పర్యాటక మేనేజర్ ప్రతాపరెడ్డి, డిఆర్‌డిఎ, మెప్మా, సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

కదిరి అర్బన్ :యోగా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చునని యోగా శిక్షకులు రామ్మూర్తి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా ప్రాధాన్యతను వివరించారు. మంగళవారం ఉదయం నిర్వహించిన యోగా శిక్షణలో ఆర్డీవో వివిఎస్. శర్మ, ఎంపీడీవో పోలప్ప, ఎంఇఒ ఓబుల రెడ్డి, ప్రభుత్వ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

గుడిబండ : యోగాంధ్ర కార్యక్రమం సందర్భంగా మండల కేంద్రంలో వివిధ శాఖ అధికారులు, విద్యార్థులు మంగళవారం యోగాంధ్రపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. యోగా ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జవాన్ చెప్పినవన్నీ అవాస్తవాలే...



ఆధారాలు చూపుతున్న జవాన్ సోదరుడు లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

గోరంట్ల మండలం పాలసముద్రం రాగిమేకలపల్లికి చెందిన ఆర్మీ జవాన్ చౌడేష్ భూ సమస్యపై చెప్పిన మాటలు పూర్తిగా అవాస్తవమని అతని సోదరుడు లక్ష్మీనారాయణ తెలిపారు. మంగళవారం పుట్టపర్తిలోని కలెక్టరేట్ కి వచ్చిన ఆయన కలెక్టర్ చేతన్‌ని కలిసి భూ సమస్య గురించి వినతి పత్రం అందించారు. దీనికి సంబంధించిన పత్రాలు సైతం కలెక్టర్ కి అందించారు. ఈ సందర్భంగా రైతు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జవాన్ చౌడేష్ చెప్పిన మాటలు అవాస్తవమని చెప్పారు. రాగిమేకలపల్లి పొలంలోని సర్వేనెంబర్ -11లో 10 ఎకరాల భూమి

న్యాయం చేయాలని బాధిత రైతు ఆవేదన

తమ తాతల ఆస్తి అని తెలిపారు. ఈ సమస్యలో రాజకీయ పార్టీల ప్రమేయం లేదన్నారు. జవాన్ చౌడేష్ అక్రమంగా 5.06 ఎకరాల భూమిని రిజిస్టర్ చేయించుకున్నారని ఆరోపించారు. న్యాయంగా భాగ పరిష్కారాలు చేసుకోకుండా తమకు తెలియకుండా ప్రధాన రహదారి వెంబడి ఉన్న భూమిని మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని ఆరోపించారు. ఇలా చేయడం వల్ల తాను పూర్తిగా నష్టపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. ౖతుని మోసం చేయడం ఎంతవరకు సమంజసం అని కన్నీరు పెట్టుకున్నారు. కలెక్టర్ స్పందించి న్యాయంగా తమ సమస్యను పరిష్కరిస్తే తనకు ఎలాంటి అభ్యంతరం లేదని రైతు లక్ష్మీనారాయణ తెలిపారు.

జనన,మరణ రికార్డులు భద్రపరచండి

ప్రజాశక్తి - బత్తలపల్లి

గ్రామ సచివాలయాలలో జనన,మరణ రికార్డులను భద్రపరచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలోని జిల్లా గణాంక శాఖ అధికారి ఖలదర్ సూచించారు. ఈ మేరకు ఆయన మంగళవారం బత్తలపల్లిలోని గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా 2022-2025 వరకు సచివాలయ పరిధిలో ఆన్‌లైన్‌లో ప్రజలకు అందించిన జనన మరణ సర్టిఫికెట్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఆన్లైన్లో జనన మరణ సర్టిఫికెట్లు అందజేసినా మాన్యువల్ గా రికార్డులలో వివరాలను నమోదు చేసి భద్రపరచాలని సూచించారు.బత్తలపల్లి పంచాయతీ కార్యదర్శి నారాయణస్వామితో జనన మరణ సర్టిఫికెట్లను రికార్డులలో భద్రపరచడానికి పలు సూచనలు చేశారు.

చౌక దుకాణాల వద్దనే రేషన్ పంపిణీ : జేసీ

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు చౌక దుకాణాల ద్వారానే రేషన్ పంపిణీ జరగనున్నదని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. జూన్ 1 నుంచి రేషన్ దుకాణాల ద్వారా మాత్రమే రేషన్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. చౌక దుకాణాలు ప్రతినెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు తెరచి ఉంచాలన్నారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రేషన్ పంపిణీ చేయాలన్నారు. జిల్లాలో 5,66,057 రేషన్ కార్డులు ఉన్నాయని గతంలో మాదిరి నిత్యవసర వస్తువులు సరఫరా చేసే వాహనాలు ఉండవని లబ్ధిదారులు ప్రభుత్వం కేటాయించిన రేషన్ దుకాణాలలోనే తీసుకోవలసి ఉంటుందని చెప్పారు. డీలర్లు లబ్ధిదారుల నుంచి అదనపు ధర వసూలు చేయకూడదని, తూకాలలో తక్కువ ఇవ్వరాదని అన్నారు. వికలాంగులకు, 65 ఏళ్లు పైబడిన వారికి వారి ఇంటి వద్ద సరుకులు అందజేయాల్సి ఉంటుందన్నారు.



జెసిబి సాయంతో దెబ్బతిన్న రోడ్డుకు మట్టిని వేస్తున్న దృశ్యం

రోడ్డుకు మరమ్మతులు

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

మండలంలోని పంచాయతీ ముచ్చురామి రహదారికి అధికారులు మరమ్మతు చర్యలు చేపట్టారు. మరమ్మతుకు నోచని ముచ్చురామి రహదారి శీర్షికన ప్రజాశక్తి దినపత్రికలో మంగళవారం ప్రచురితమైన కథనానికి ఎంపిడిఒ సాయి మనోహర్ స్పందించారు. ముచ్చురామి వంక ప్రధాన రహదారికి మరమ్మతులు చేయాలని ఆదేశించారు. దీంతో ప్రమాదంగా వున్న ప్రాంతంలో మట్టితో రోడ్డును తయారు చేశారు. దీంతో స్థానిక ప్రజలు వాహనదారులు కృతజ్ఞతలు తెలిపారు.

డ్రోన్ కెమెరాతో నిఘా

ప్రజాశక్తి - ముదిగుబ్బ

మండలంలో అసాంఘిక కార్యకలాపాల నివారణకు పోలీసులు డ్రోన్ కెమెరాలతో నిఘా పెంచారు. ముదిగుబ్బ అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముదిగుబ్బ, ముదిగుబ్బ చుట్టుప్రక్కల ప్రాంతాలలో డ్రోన్ కెమెరాను ఉపయోగించి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేస్తున్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని డ్రోన్ కెమెరా ద్వారా వెంటనే గుర్తించి చట్టరీత్యా చర్యలు తీసుకుంటున్నామని సిఐ శివరాముడు తెలిపారు.

కార్డెన్ సెర్చ్ : ముదిగుబ్బ రూరల్ సీఐ శ్యామారావు, పట్నం ఎఎస్‌ఐ లోకనాథ్ ఆధ్వర్యంలో మండలంలోని నాగిరెడ్డిగారిపల్లిలో కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఇరు వర్గాలకు చెందిన ఇళ్లను గడ్డివాములను ఇంటి పరిసర ప్రాంతాలను తనిఖీ చేశారు. అనంతరం గ్రామసభ నిర్వహించి ప్రజలకు పలు సూచనలు చేశారు.

భూ అక్రమాలపై విచారణకు డిమాండ్

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

పట్టణంలో రూ. 60 కోట్లు విలువచేసే సర్వేనెంబర్ 650-2లోని భూమికి సంబందించిన అక్రమాలపై విచారణ జరిపించాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీవో మహేష్‌కు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ మాట్లాడుతూ.పట్టణంలో బెంగళూరు వెళ్లే రోడ్డులోని650-2 సర్వే నంబర్ లో 60 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని విమర్శించారు.. వీరికి అప్పటి తహశీల్దార్ రమేష్ పూర్తిగా సహకరించారని ఆరోపించారు. ప్లంబర్స్ యూనియన్ ముసుగులో అప్పటి అధికార పార్టీని అడ్డుపెట్టుకొని భూమి యజమానులను బెదిరించి మరోవైపు అసలైన ప్లంబర్స్‌కి అన్యాయం చేసి దాదాపు 30 నుంచి 35 పట్టాలు తమ బినామీ పేర్లతో దోచేశారన్నారు. రూ. 60 కోట్ల విలువైన 2 ఎకరాల భూమి కేవలం యూనియన్‌లోని ముగ్గురు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిందన్నారు. వీరిపై చట్టబద్ధంగా విచారించి అర్హులకు పట్టాలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్స్ కార్మిక సంఘం నాయకులు ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆంజనేయులు, తాజుద్దీన్, రామకృష్ణ, రామసుబ్బయ్య, సురేంద్ర, నాగేంద్ర, చిన్న, జనార్దన్, మహిళా సమైక్య నాయకులు లలితమ్మ, లింగమ్మ, ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని నెహ్రూకు నివాళి

ప్రజాశక్తి - కదిరి టౌన్

మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రు 61వ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ కదిరి నాయకులు మంగళవారం జరుపుతున్నారు. చిలమత్తూర్ మోహన్ గాంధీ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఆసుపత్రి వద్ద అన్నదానం

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

పుట్టపర్తి మండల పరిధిలోని ప్రశాంతి గ్రామం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వద్ద వైసిపి నాయకులు మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వైసీపీ యువజన అధ్యక్షుడు సందీప్ నాయుడు, సతీష్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవి నాయక్, మాధవరెడ్డి, రిషికేశవరెడ్డి నాగిరెడ్డి దాసిరెడ్డి,రాష్ట్ర మహిళా నాయకురాలు సాయి లీల రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

కొత్తచెరువు : స్థానిక వైసిపి నాయకులు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు బ్రెడ్లు పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు, పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే డి శ్రీధర్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా మండలకేంద్రంలోని ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు పండ్లు, పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్యాంసుందర్ రెడ్డి, మహాలక్ష్మి, పాదయాత్ర వాల్మీకి శంకర్, వడ్డే నారాయణ తదితరులు పాల్గొన్నారు.

బుక్కపట్నం : పుట్టపర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలోని రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కొత్తకోట కేశవ, రాచం రెడ్డి భాస్కర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నింబధనలు తప్పనిసరి

ప్రజాశక్తి - బత్తలపల్లి

వాహనాలు నడిపేటప్పుడు డ్రైవర్లు తప్పనిసరిగా రోడ్డు నిబంధనలు పాటించాలని ధర్మవరం రూరల్ సిఐ ప్రభాకర్ సూచించారు.ఈ మేరకు ఆయన మంగళవారం సాయంత్రం బత్తలపల్లి నాలుగు రోడ్ల కూడలిలో తన సిబ్బందితో కలసి వాహనాలను తనిఖీ చేశారు. నిబంధనలు పాటించనివాహన డ్రైవర్లకు జరిమానా విధించారు. ఫోర్ వీలర్ వాహనాలు నడిపేవారు వాహనానికి సంబంధించిన రికార్డులతోపాటు తప్పనిసరిగా డ్రైవర్ సీట్ బెల్ట్ ధరించాలని చెప్పారు.

అలరించిన వేషధారణ

ప్రజాశక్తి - కదిరి టౌన్

కదిరి పట్టణానికి చెందిన నాగప్ప విశ్వామిత్ర వేషధారణలో పలువురిని ఆకట్టుకున్నాడు.టీడీపీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు 102వ జయంతి వేడుకలను పురస్కరించుకొని అనంతపురంలో నిర్వహించిన నాటక ప్రదర్శనలో కదిరి టిడిపి బీసీ పట్టణ అధ్యక్షులు ఖాదరబాద్ నాగప్ప విశ్వామిత్ర వేషధారణ చేశారు. ఆయన ప్రదర్శనను పలువురు ప్రశంసించారు.



విశ్వామిత్రుడి వేషధారణలో నాగప్ప

యుద్ధంలో పాల్గొన్న జవాన్‌కు సన్మానం

తాడిపత్రి : ఆపరేషన్ సింధూర్ యుద్ధంలో పాల్గొన్న జవాన్ రమాకాంత్‌రెడ్డిని తాడిపత్రి జర్నలిస్టులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సింధూర్ యుద్ధం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జవాన్ రమాకాంత్‌రెడ్డి మాట్లాడుతూ 2000లో తాను ఆర్మీలో చేరినప్పటి నుంచి పశ్చిమబెంగాల్, జమ్మూకాశ్మీర్, తదితర ప్రాంతాల్లో విధులు నిర్వహించినట్లు తెలిపారు. అయితే 24 ఏళ్ల విధి నిర్వహణలో ఆపరేషన్ సింధూర్ ఒక అమూల్యమైన ఘట్టమన్నారు. దేశం కోసం సేవలను అందించడానికి అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో విలేకర్లు ప్రజాశక్తి వెంకట్రామిరెడ్డి, ఆది, కన్నా, పుల్లయ్య, వినోద్, సిద్ధయ్య, నరేంద్ర, పరుశురాం, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి కోటను సందర్శించిన అధికారులు

గుత్తి : చారిత్రాత్మకమైన గుత్తి కోటను మంగళవారం అధికారులు సందర్శించారు. జూన్ 2న జరిగే యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా గుత్తి కోటలో యోగా కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా గుంతకల్ రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీనివాసులు, తహశీల్దార్ డి.ఓబులేసు, మున్సిపల్ కమిషనర్ బి.జబ్బార్‌మియా, ఎంపిడిఒ డి.ప్రభాకర్‌నాయక్ కలిసి కోటలోని గుర్రపుశాల వద్ద నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా సర్ థామస్ మన్రో సమాధిని సందర్శించారు. సమాధి వద్ద పుష్పాలు ఉంచి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాంబాబు, డిఇఇ హేమచంద్ర, ఎఇ హరికిరణ్, యోగా గురువు కృష్ణ, గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు సి.విజయభాస్కర్, కోటగైడ్ మంగే రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగోన్నతుల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి

అనంతపురం కలెక్టరేట్ : సాధారణ ఉద్యోగోన్నతులు, ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సహాయకుల పదోన్నతుల్లో షెడ్యూల్డ్ క్యాస్టుల ఉప వర్గీకరణ అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సుగుమంచి సురేష్‌బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.అహోబిలేసు డిమాండ్ చేశారు. మంగళవారం ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎం.ప్రసాద్‌బాబును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం జారీ చేసి మెగా డీఎస్సీలో కూడా ఎస్సీల ఉప వర్గీకరణ అమలు చేయాలన్నారు. ఉద్యోగుల పదోన్నతుల్లోనూ అమలు చేయాలని కోరారు.